# అబ్దుల్ తన కుటుంబం కోసం షాపింగ్ కు వెళ్తాడు

సంస్థ పేరు: COVID-19 : భారతీయ వైజ్ఞానికుల ప్రతిస్పందన
ఓ స్వచ్ఛంద సమూహం

IndiSciCovid

https://indscicov.in/



అబ్దుల్ ఖంగారుగా నిద్రలోనుంచి ఉలిక్కిపడి లేచి, "అరే!  నేను మళ్లీ అజిత్ సార్ క్లాసుకి ఆలస్యంగా వెళ్ళానేమో! ఈ సారి మాత్రం అయన నన్ను ఖచ్చితంగా ఆఖరి పరీక్ష రాయనివ్వరు" అనుకున్నాడు. అలా భయపడుతున్న అబ్దుల్ కు వెంటనే గుర్తుకొచ్చింది, తన కాలేజి లాక్డౌన్ వల్ల మూసేసారు అని. అతను హాస్టల్లో కాకుండా తన తల్లితండ్రుల ఇంట్లో ఉంటున్నానని గుర్తుకొచ్చింది. ఒకే ఒక గది ఉన్న అతని చిన్న ఇంట్లో అప్పుడే ప్రొద్దున్న కార్యకలాపాలు మొదలైపోయాయి- అమ్మి అందరికీ చాయి పెట్టటం, దాది అల్లిక సూదుల శబ్దాలు, అబ్బా చేసుకొనే నమాజు. ఇంత గోలలో ఎలాగూ నిద్ర పట్టదు కాబట్టి ఇంక లేవడమే ఉత్తమమని అనుకున్నాడు అబ్దుల్.

పళ్ళు తోముకుంటున్న  అబ్దుల్ కు  తన హాస్టల్ గది, తన స్నేహితుడు సతీష్ బాగా గుర్తుకు వచ్చి బెంగగా అనిపించింది. తన  హాస్టల్ గది  తన తల్లితండ్రుల ఇంటికంటే పెద్దదేమీ కాదు. అతనికి చాయి తాగుతూ స్నేహితులతో  రాజకీయాల గురించి అంతులేని బాతాఖానీలు బాగా గుర్తుకువచ్చాయి. కాలేజీలో తాను అనుభవించిన స్వేచ్ఛ మరీ  మరీ గుర్తుకొచ్చింది. మూడు వారాల క్రితమే కాలేజీలన్నీ హఠాత్తుగా మూసేయడం వల్ల, అబ్దుల్ క్రిక్కిరిసి ఉన్న రెండు రైళ్లు, మూడు గంటల పాటు ఒక జీపు ప్రయాణము చేయవలసివచ్చింది,ఇంటికి చేరటానికి! అప్పుడు ఇంట్లో అందరికీ? అందరూ బాగా ఖంగారు పడ్డారు. అబ్దుల్ ఇంటికి చేరగానే పొందిన సంతోషాన్ని తిరిగి నెమరు వేసుకున్నాడు.



"అబ్దుల్! చాల పొద్దు పోయింది. నాకు మటనూ, టమాటాలు బజారునుంచి తేవాలని చెప్పానుకదా? వెళ్లు, వెళ్లు, తొందరగా వెళ్లు! షాపులన్నీ మూసేస్తారు మళ్లీ" అని గట్టిగా చెప్పింది అమ్మి. "కానీ జాగ్రత్తగా ఉండు సుమా! ముఖానికి మాస్కు వేసుకో. అనవసరమైన వాటిని దేనిని తాకకు, జనం నుంచి దూరంగా ఉండు..." అంటూ అమ్మి తన జాగ్రత్తల జాబితా విప్పింది.

"నా బిపి మందులు దాదాపుగా అయిపోయాయి. ఆ మందుల షాపులో వచ్చాయేమో కాస్త కనుక్కుంటావా?" ఆడిగింది దాది.

"అలాగే! అలాగే! నేను వెళ్తున్నాను. కానీ మళ్లీ రేపు గాని ఇంకొక రెండు మూడు రోజులవరకు కానీ నేను బయటకు వెళ్ళను. అందుకే ఏమేమి కావాలో అన్నీ ఇప్పుడే చెప్పండి" అన్నాడు అబ్దుల్.

"అబ్దుల్, నాకు ఒక దినపత్రిక కొనుక్కురా! కుదిరితే రేపటిది కూడా ఈ రోజే పట్టుకొచ్చేయి !", అబ్బాకు ఎప్పుడూ పరిహాసమే. అందరూ ఆ జోకు విని గట్టిగా అయ్యో అన్నారు. ఐనా వారందిరికి తెలుసు, అబ్బా వేసే ఈ చిన్న చిన్న జోకులవల్లే ఈ పరిస్థితి కాస్త హాయిగా గడుస్తోంది.

అబ్దుల్ పెద్దక్క ప్రస్తుతం మన దేశం లో లేకపోయినా ప్రతి రాత్రి ఫోను చేసి వాళ్లందరికీ జాగ్రత్తలు చెప్తూనే ఉంటుంది. ఆమెనే అబ్దుల్ ను మాత్రమే సరుకులు అవీ కొనడానికి బయటకి వెళ్ళమని చెప్పింది, "అబ్దుల్! ఇంట్లో అందరూ పెద్దవాళ్లు కాబట్టి బయటకు వెళ్లడం వాళ్లకు ఆపద. అయినా ఇంట్లోనే కూర్చుని నువ్వు చేసేదేముంది?" అంటూ ఈ మధ్యకాలంలో బయటకి వెళ్ళినప్పుడల్లా మాస్కు వేసుకోవాలని కూడా చెప్పింది.



అబ్దుల్ తన దాది ఆవిడ పాత దుపట్టా తో  కుట్టి ఇచ్చి, ఉతికిన, ఒక గుడ్డ మాస్కుని  వేసుకున్నాడు. "తలుపు దగ్గర పెట్టిన ఆ శాలువా కప్పుకుని వెళ్లు" అని  అబ్దుల్ తల్లి బతిమాలింది. "ఇప్పుడు చాలా వేడిగా ఉంది అమ్మీ! నేనింక అది వాడను. ఇంటికి తిరిగి రాగానే వేసుకున్న బట్టలని ఉతికేస్తాను" అని చెప్పి బయట ఉన్న చెప్పులు వేసుకుని వెళ్ళిపోయాడు అబ్దుల్.

మందుల షాపు, కూరగాయల షాపు బయట ఉన్న గుండ్రటి గుఱుతులలో తన వంతు కోసం వేచి ఉన్నాడు అబ్దుల్. ఫోనులో ఉన్న పరిమితిలేని ప్లాన్ ఉండడం వల్ల  కనీసం తన స్నేహితులతో కబుర్లు చెబుతూ ఈ క్యూ లో  సమయం గడపవచ్చు!

మిగతా పనులు ముగించుకుని అబ్దుల్ చివరగా కసాయి దుకాణానికి చేరుకున్నాడు. అక్కడ పెద్దగా మనుషులు లేరు. కరీం చాచా మటన్ ని షాపు వెనకాల కోస్తూ అబ్దుల్ పై ప్రశ్నల వర్షం కురిపించాడు. "ఇంటిదగ్గర అందరు బావున్నారా? అసలు ఈ  లాక్డౌన్ ఎప్పుడు అయిపోతుంది?నువ్వు నీ ఫోను మీద న్యూస్ చూస్తూవుంటావు కదా, ఏమంటున్నారు దీని గురించి?" అబ్దుల్ తన ఫోను పక్కన పెట్టాడు. ఇంట్లో వాళ్లతో కాకుండా ఒక బయటి మనిషితో మాట్లాడడం బావున్నట్లు అనిపించింది అబ్దుల్ కి. షాపుకు ముందు వెనకాల నుంచి అరుస్తూ మాట్లాడినా సరే, మాస్కుల వెనకాలనుంచి మాటలు ముద్దగా వస్తున్నా సరే! "ఇంటిదగ్గర అందరు బావున్నారు. కొంచం పరిస్థితి గురించి ఆందోళనగా ఉంది అంతే. ఈ  లాక్డౌన్ గురించి నాకేమి తెలీదు చాచా! అసలు ఇది ఆగుతుందా అనిపిస్తోంది." బదులిచ్చాడు అబ్దుల్. ఇంకాసేపు ఉండి కరీం చాచా తో ఆర్థిక పరిస్థుతుల గురించి కాస్త మాట్లాడి బయలు దేరాడు.



అబ్దుల్ ఇంటికి చేరుకోగానే తన అమ్మ తలుపు దగ్గర ఒక చిన్న మగ్గులో నీళ్లు, సోపు, తుడుచుకోడానికి ఒక పొడి గుడ్డ పెట్టి ఉంచింది. అబ్దుల్ చెప్పులు బయటనే వదిలి, చేతులు కడుక్కొని తుడుచుకున్నాడు. ఆ తరువాత సబ్బు నీళ్లలో గుడ్డను ముంచి తెచ్చిన మందుల డబ్బాను తుడిచాడు. తన తల్లి పెట్టిన ఇంకొక చిన్న గుడ్డ , సానిటైజర్ తో తన ఫోనుని బాగా తుడిచాడు. పోయినసారి ఇలా చేయడం మర్చిపోయినప్పుడు అమ్మ తో చాలా తిట్లు తిన్నాడు అబ్దుల్. అమ్మ  కోపంలో ఫోను తీసేసుకుంటానని బెదిరించింది కూడా!

ఇంట్లోకి వచ్చి కొన్న మటన్ , కూరగాయలు అమ్మ కి ఇచ్చాడు. ఆమె వాటినన్నిటిని బాగా కడగడం మొదలు పెట్టింది వాళ్ల  చిన్న ఫ్రిడ్జిలో పెట్టేముందు. తెచ్చిన మందుల ప్యాకెట్టు ను బల్ల మీద పెట్టి స్నానానికి ఇంకా బట్టలు, మాస్కు ఉతకడానికి వెళ్ళాడు అబ్దుల్.

స్నానం  తరువాత అబ్దుల్ బల్ల మీద పెట్టిన మందుల ప్యాకెట్టు లో నుంచి మందులు తీసి, ఒక చిన్న గాజు సీసాలోకి మార్చాడు. తన దాది వృద్ధురాలు కాబట్టి అతనికెప్పుడు ఆందోళనగా ఉంటుంది ఆవిడకు కోవిడ్-19 వస్తుందేమో అని. ఖాళీ అయిన మందుల డబ్బాను బయటున్న చెత్తకుండీలో పారేసాడు అబ్దుల్. ఆ తరువాత, మళ్లీ చేతులు కడుక్కొని ఎందుకైనా మంచిది అని, మందుల సీసాను సబ్బు నీళ్లతో తుడిచాడు సీసా మీద ఉన్న వైరస్ ను నిర్మూలించేందుకు. "దాది!, ఇదుగో నీ మందులు, నిన్ననే !"



ఉతికిన బట్టలు ఆరబెడుతూ ఉన్నప్పుడు అబ్దుల్ కి గుర్తుకువచ్చింది, తన అబ్బా అడిగిన దినపత్రిక తేవడం మర్చిపోయానని. పరవాలేదులే, ఇంక తన తండ్రి వేసే కుళ్ళు జోకులు రోజంతా వినాల్సి ఉంటుంది అనుకుంటూ నవ్వుకున్నాడు అబ్దుల్.

ఈ కథలు విలక్షణమైన దృశ్యాలను చిత్రీకరించడానికి మరియు మేము అందించే సమాచారాన్ని సందర్భోచితంగా చేయడానికి ఉద్దేశించబడినవి. దీని ద్వారా, ఇక్కడి విషయాన్ని సులభంగా నివేదించడం జరిగింది. శాస్త్రీయ ఖచ్చితత్వం కొరకు, దయచేసి వెబ్‌సైట్ లోని సంబంధిత ప్రతులను చూడగలరు.

